**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 09.10.2018.**

**<u>అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన నగర పోలీస్ కమీషనర్ దంపతులు</u>**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ది. 10. 10. 2018 నుండి ది. 18. 10. 2018 వరకు జరిగే దసరా ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయ నేపథ్యంలో అమ్మవారికి పసుపు, కుంకుమ మరియు పట్టు వస్త్రాలను ది. 09. 10. 18న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు సతీసమేతంగా సమర్పించడం జరిగింది.

ఆనవాయితీ ప్రకారం ముందుగా ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లోని రావి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి సారెను ఊరేగింపుగా తీసుకుని వెళ్ళగా దుర్గగుడి ఈఓ గారు నగర పోలీస్ కమీషనర్ గారికి సాదరంగా ఆహ్వానం పలకగా పోలీస్ కమీషనర్ గారు సతీసమేతంగా అమ్మవారికి పసుపు, కుంకుమ మరియు పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, లా & ఆర్డర్-2 ఏడిసిపి శ్రీ నవాబ్ జాన్ మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--